

ఓబీసీ జిల్లా అధ్యక్షుడిగా కే.బి.ఆర్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా అధ్యక్షుడిగా కే.రాజా బాలచందర్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ గౌడ్ శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా కే. బాలచందర్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ ఆలిండియా ఓబీసీ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ ఆశీస్సులతో తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షుడు తనను పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందున రాష్ట్ర పార్టీ నాయకత్వానికి జిల్లా పార్టీ నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు అన్ని నియోజకవర్గాల్లో పార్టీ విజయానికి తన శాయ శక్తుల కృషి చేస్తానని కేబీర్ గౌడ్ పేర్కొన్నారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

1

ఆదివారం 6 ఆగస్టు 2023





ఒకరిని మించి ఒకరు..

- పోటీ పడుతూ ప్రజల్లోకి..
- పరామర్శలు సహకారాలు...
  మేమున్నామంటూ హామీలు
- పాలాభిషేకాలతో బీఆర్ఎస్
- రైతు డిక్లరేషన్ అంటూ కాంగ్రెస్
- ప్రజా పోరాటాల్లో సీపీఐ(ఎం)
- కనిపించని కమలం
- బలం పుంజుకోనుందా బహుజనవాదం

'ఎట్టి పరిస్థితుల్లోనూ త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్నదని.. ఈ లోగా ప్రజల్లోకి వెళ్లి ఓటర్ల దృష్టిని తమ వైపు తిప్పుకునేందుకు రాజకీయ నాయకులు ఒకరిని మించి ఒకరు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఈ సందడి నెలకొన్నప్పటికీ.. బల్మూరు మండలంలో ఎక్కువ మోతాదులో ఈ హడావిడి కనిపిస్తున్నదని చెప్పవచ్చు. మండలంలో గతంలో నుండి కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ముందంజలో ఉందని ఇటు కాంగ్రెస్ పార్టీ వారు అటు టిఆర్ఎస్ పార్టీ వారి నమ్మకం. అధికార బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఈసారి తాము మండలంలో ఉనికిని కాపాడుకోవాలని గట్టి ప్రయత్నాలు ఇప్పటినుండే ప్రారంభించాయి. రాజకీయంగా మండలంలో పట్టు సాధించేందుకు ప్రధానంగా కాంగ్రెస్ డి ఆర్ ఎస్ పార్టీలు పోటీ పనులు ఉన్నాయని చెప్పవచ్చు. ఈ సందర్భంలోనే ఆయా పార్టీలు పరామర్శలు చేస్తూ.. సహకారాలు అందిస్తూ.. మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ అనేక రకాలుగా హామీలను ఇస్తున్న వైనం.. నవ తెలంగాణ కథనం



నవతెలంగాణ - బల్మూరు

తెలంగాణ ఆవిర్భావం మొదలుకొని కెసిఆర్ జన్మదినం కేటీఆర్ జన్మదినం మరియు ఇతర మంత్రుల జన్మదినాలు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పాలాభిషేకాలకు ప్రాధాన్యత ఇస్తున్నది. మండలంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట పాలాభిషేకాల కార్యక్రమాలను నిర్వహించడం పరిపాటిగ మారింది. రైతులకు రుణమాఫీ ప్రకటన చేశారని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని పెన్షన్లు పెంచారని ప్రతి సందర్భంలోనూ పాలాభిషేకాలు చేస్తూ ప్రజల్లోకి వెళుతూ మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఇప్పట్నుండే కోరుతుండడం పట్ల మండల ప్రజల్లో చర్చనీయాంశంగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామాలలో పేరుకుపోయిన చెత్తాచెదారం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా గ్రామాలు ఎలా ఉన్నాయో పట్టించుకోవడంలేదని గ్రామాల అభివృద్ధిని పట్టించుకోవడంలేదని అధికార పార్టీ నాయకులపై ప్రజలు నిరాశగా ఉన్నారని విమర్శిస్తున్నారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ వారు మండలంలో హల్చల్ చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ప్రస్తుత ప్రభుత్వ హాయంలో అధిక ధరలు గ్రామాల అభివృద్ధి లేదని విమర్శిస్తూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ , 500కే సిలిండర్, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు, పెన్షన్ 4000ల కు పెంపు, భూమిలేని వారికి ఏడాదికి 12,000లు, చదువుకునే వారికి స్కూటీ, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, నిరుద్యోగులకు 4000 వేతనం అంటూ రైతు డిక్లరేషన్లు పేర్కొంటూ ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలో ప్రతి ప్రజా పోరాటంలో సిపిఐ (ఎం) పాల్గొంటూ ప్రజలలో చైతన్యవంతం చేయడంలో ముందంజలో ఉందని ఆయా గ్రామాల యువకులు విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె మొదలు ఆశలు అంగన్వాడి టీచర్లు వీఆర్ఏల సమ్మె వంటి ప్రజా పోరాటాలలో ముందుంటూ మండలంలో తమకంటూ గుర్తింపు తెచ్చుకునే విధంగా సిపిఐ ఎం నాయకులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.కమలం పువ్వు బిజెపి నాయకులు మండలంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో రాజకీయ పార్టీల నాయకులు అందరూ కనిపిస్తున్నారు గాని కమలం పువ్వు వారు కనిపించడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. బల్మూరు మండలంతో పాటు అచ్చంపేట నియోజకవర్గంలో దళిత బహుజన నాయకులు చైతన్య మంతమైన యువకులు ఉండడంతో బహుజన వాదం బలం పుంజుకోవచ్చని చర్చలు జరుగుతున్నప్పటికీ సరైన బహుజన నాయకులు లేరని చర్చలు వినిపిస్తున్నాయి. సరైన బహుజన నాయకులు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో వాట్సప్ గ్రూప్ లలో పరస్పర విమర్శలు ఆరోపణలు మొదలయ్యాయి పర్యవసానం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.. అంటున్నారు.





ఆగస్టు 12న చలో హైదరాబాద్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆగస్టు 12వ తేదీన సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి కోరారు. శనివారం కోయిల కొండ మండలం లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు కోరుతూ ఆగస్టు 12 రోజు తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పాత పెన్షన్ సాధనా సంకల్ప రథయాత్రకు మద్దతి ఇచ్చినటువంటి అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ నడిబోడ్డున జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇంఛార్జి కురుమూర్తి, ప్రభాకర్, పీర్టీయూ నాయకులు గోపాల్ నాయక్, మండల ఇంఛార్జి కేశవ రెడ్డి, రఘునందన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాధా, అషరెడ్డి , కమల, జయమ్మ, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరును పరిశీలన



నవతెలంగాణ- హన్వాడ

హన్వాడ మండలంలోని దుర్రి తండా ఏనమ్మిది తండా అమ్మపూర్ తండా దాచకపల్లి మునిమోక్షం గ్రామాలతో పాటు మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి కావడంతో క్షేత్రస్థాయిలో పనితీరును పరిశీలించారు. నిర్దేశిత ఫార్మాట్లో వారికి మార్కులను కేటాయించిన అధికారుల బృందం శనివారం మండలంలో పర్యటించారు. గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న పలు రికార్డులు పల్లె ప్రకృతి వనాలు నర్సరీలు సెగ్రికేషన్ షెడ్లు పరిశీలించి పంచాయతీ కార్యదర్శుల పనితీరును అంచనా వేశారు. జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య డిఎఫ్ఓ డిపిఓ పోలీస్ అధికారి ఎంపీడీవో ధనంజయ గౌడ్ ఎం పి ఓ వెంకటరెడ్డి లు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరును పరిశీలించి మార్కులు వేశారు. కేటాయించిన ఫార్మేట్ లలో మార్కులు కేటాయించి అధికారుల బృందం ప్రభుత్వానికి నివేదించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే పల్లెముని కాలనీ గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసిన విధానాన్ని పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ ,టీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి ,సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

కొనసాగిన స్కూల్ స్వీపర్ల సమ్మె

నవతెలంగాణ-మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని 41 రోజులు కావస్తున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి చూపడం లేదని లేదని రాష్ట్ర అధ్యక్షులు ఘటన అన్నారు. శనివారం ధర్నా చౌక్ లో జరిగిన సమ్మెలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నిరాహార దీక్షలు స్కూల్ స్వీపర్లు చేస్తుంటే పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. కొందరికి 1623 మరికొందరికి 4000 రూపాయలు ఇవ్వడం ఎలా అని వారు గవర్నమెంట్ విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో స్కూలు స్వీపర్లు కూడా ఆ ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని, 9 సంవత్సరాలు తెలంగాణ గవర్నమెంట్ వచ్చిన స్వీపర్ల సమస్యలు పరిష్కరించడం లేదని వారు విమర్శించారు. ఎంతోమంది స్కూల్ స్వీపర్లు అనారోగ్యంతో చనిపోతే వారి కుటుంబాలు వీధినా పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చినప్పుడు ఎంతో ఆశపడ్డాము కానీ స్కూలు స్వీపర్లను కాపాడిన ప్రభుత్వాలు లేవు నెలకు 75 రూపాయల నుండి పనిచేస్తున్న ఎన్నో ప్రభుత్వాలు మారిన, తప్ప స్వీపర్ల బతుకులు మారలేవని వారు విమర్శించారు. వారికి కనీస వేతనం 27,000 ఇవ్వాలని , 61 ఏళ్ల దాటిన రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల నాగయ్య, గద్వాల్ జిల్లా అధ్యక్షులు రామలింగయ్య, నారాయణపేట జిల్లా అధ్యక్షులు అంజప్ప, జయమ్మ, లక్ష్మమ్మ, వెంకటమ్మ, అంజులమ్మ, ఈరన్న, వెంకటమ్మ, రత్నమ్మ, రాములు, నారాయణ ,బాలరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న జీపీ సమ్మె



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రం లో జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద గత 31 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కు కాంగ్రెస్ నేతా దత్తాత్రేయ శనివారం మద్దతు తెలిపి కార్మికులు అందరికీ 25కేజీ బియ్యం బ్యాగ్ మరియు నెలకు సరిపడా నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు.కార్మికులు సమ్మె 31 రోజులు గడుస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరి.ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యల పై సపందించి వారి డిమాండ్ లు నెరవేర్చాలని కోరారు.వారి సమస్యలు పరిష్కారం అయినంత వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు కార్మికులకు ధైర్యం చెప్పారు.

కాంట్రాక్ట్ రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి .పి.సురేష్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంటాక్ట్ రెండో ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ఛలో అసెంబ్లీ ముట్టడిని భగ్నం, అక్రమ అరెస్టులను నిరసిస్తూ కాంట్రాక్ట్ రెండో ఏఎన్ఎంల కలెక్టరేట్ ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా ఆరోగ్య వ్యవస్థను తమ భుజస్కందాలపై మోస్తూ అనేక సేవలందిస్తున్న కాంట్రాక్టర్ రెండో ఏఎన్ఎం లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా ప్రభుత్వం బేషరతుగా తక్షణమే పర్మనెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. శనివారం చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి, నిర్బంధించినందుకు నిరసనగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ రెండవ ఏఎన్ఎంల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు రెండో ఏఎన్ఎంల అందరిని రెగ్యులర్ చేయాలని న్యాయమైన డిమాండ్ తో అనేక సంవత్సరాల నుండి ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ తమ గోడును ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లెందుకు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఛలో హైదరాబాద్ పేరిట శాంతియుత ఆందోళనకు పిలుపునిస్తే ప్రభుత్వం వారి గోడును వినకుండా దొడ్డి దారిన ఆందోళన కార్యక్రమాన్ని భగ్నం చేసే కుట్రలో పోలీసులను ఉసిగొలిపి మహిళలు అని కూడా చూడకుండా కర్కశంగా అర్ధరాత్రి ఇళ్లల్లోకి చొరబడి ఎక్కడికక్కడ బలవంతంగా అరెస్టులు చేసి నిర్బంధించడం సిగ్గు చేటు అన్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధం ప్రయోగించిన వందలాదిమంది కాంట్రాక్టు రెండో ఏఎన్ఎంలు తమ నిరసన గళాన్ని హైదరాబాదులో వినిపించారని అన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో అనేక అవార్డులు రావడానికి ప్రధాన భూమిక కాంట్రాక్టర్ రెండో ఏఎన్ఎంలు తక్షణమే ప్రభుత్వం మానవత్వపథంతో క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిచో మరింత ఉధృత పోరాటాలకు సిద్ధం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ రెండో ఏఎన్ఎంలు జయమ్మ, మంజుల,అలివేల,అన్నపూర్ణ, గిరిజ,రాధిక ,అంజమ్మ ,సుజాత, అనురాధ ,శ్రీదేవి ,పద్మజ, అనురేశ్వరి, లలిత, జానకి, సునీత, మంజుల ,రాణి తదితరులు పాల్గొన్నారు.



పసు మిత్రలకు వేతనాలు నిర్ణయించాలి: సీఐటీయూ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో పనిచేస్తున్న పశుమిత్రాలకు వేతనాలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పసుమిత్రలా యూనియన్ జిల్లా సమావేశం జిల్లా కన్వీనర్ సంధ్య అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథి గా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగిస్తూ రాష్ట్రంలో సుమారు 18 వేల మంది మహిళలు పసుమిత్రాలుగా నియామకమై గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్యశాలలో పశువులకు, గొర్రెలకు ,మేకలకు బర్రెలకు ,కోళ్లకు ,కుక్కలకు రకరకాల జంతువులకు వైద్యం అందించడానికి వీరిని నియామకం చేశారని తెలిపారు. వీరందరూ డిఆర్డిఏ ఆధ్వర్యంలో పశువైద్యశాలల్లో పని చేస్తున్నారని ..వీరికి జీతం నిర్ణయించాలని, గుర్తింపు కార్డులు, డ్రెస్సులు ఇవ్వాలని ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పసుమిత్రల జిల్లా యూనియన్ కన్వీనర్ గా సంధ్య కోకన్వీనర్ గా రాజేశ్వరి భార్గవిలు ఎన్నికైనరని ఆయన తెలిపారు. ఇకముందు జరిగే పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన తెలిపారు.



నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి

- జిల్లా ఎస్పీ కే నరసింహ
- పీపీలు, ఏపీపీలకు ప్రశంశలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా న్యాయస్థానాలలో నేరస్తులకు శిక్ష పడేటట్లు కృషిచేసిన పిపిలు ఏపీపీలను జిల్లా ఎస్పీ కే నరసింహ ప్రశంసించారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాల్లో ఏపీపీ లు,ఏపిపి లు, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు పోలీసు సిబ్బంది శ్రమించాలని వారు అన్నారు. న్యాయ శాఖా వారి సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ శిక్షల శాతం పెంచాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడుటకు కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలని, కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు బాధ్యతా యుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని తెలిపారు. నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకూడదని అన్నారు. కోర్ట్, వారెంట్స్ , సమన్స్, వర్టికల్స్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న కోర్ట్ కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్.బి.డబ్ల్యూ.(నాన్ బేలబుల్ వారెంటులను) క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని. కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్ట్ క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, పిపి లు రాంబక్ష్, జనార్ధన్, అదనపు పీపీలు డీ.ఎస్పీ వెంకట రమణ రెడ్డి, కోర్ట్ మానిటరింగ్ ఇన్స్పెక్టర్ సర్ బషీర్కో, ర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు .

జీవో 60ను పకడ్బందీగా అమలు చేయాలి

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి సురేష్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో జీవో నెంబర్ 60 డిఎంఈ ఆదేశాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆగస్టు 15 తర్వాత నిరవధిక ఆందోళన, సమ్మె డిమాండ్ నోటీస్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ రామ్ కిషన్ కు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ పేరు సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ తెచ్చిన జీవో నెంబర్ 60 ని, డీఎంఈ ఆదేశాలు నీరుగారకుండా పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల వేతనాల్లో పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులలో భారీ అక్రమాలకు పాల్పడుతున్న సాయి సెక్యూరిటీ సర్వీస్ ఏజెన్సీని రద్దు చేయాలని, కార్మికులకు 15600 వేతనం పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో రోగుల మలమూత్రాలు ఎత్తిపోస్తూ వెలకట్టాలని సేవలందిస్తున్న పారిశుద్ధ్య భద్రత పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 15600 రూపాయలకు వేతనాలు పెంచుతూ పిఆర్సి జీవో నెంబర్ 60 ని తీసుకువచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు డిఎంఈ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని దానికి లోబడి టెండర్ గైడెన్స్ అంగీకరించి ఎంపికైన సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ వాటిని తుంగలో తొక్కుతూ కార్మికుల వేతనాల్లో పీఎఫ్ ఈఎస్ఐ లో భారీ కోతలు పెడుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదికాలంగా అక్రమాలపై అనేక పర్యాయాలు ఆసుపత్రి సూపరిండెంట్ మొదలుకొని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులకు, జిల్లా కలెక్టర్ కి లిఖితపూర్వకంగా అనేక ఫిర్యాదులు చేసిన ఏజెన్సీ వారికి మెమోలు మాత్రమే జారీ చేస్తున్న చర్యలు మాత్రం లేవని ధ్వజమెత్తారు. 15600లో కార్మికుల వేతనం 12093 రూపాయలు అందించాలన్నారు. పిఎఫ్ కార్మికుల వాట 12 శాతం 1542/-కాంట్రాక్టర్ వాటా 13 శాతం 1966/- చెల్లించాలి కానీ కాంట్రాక్టర్ 15116 రూపాయల బేసిక్ వేతనంపై పిఎఫ్ రెండు వాటాలు కలిపి 3025 రూపాయలు చెల్లించకుండా, కేవలం 6,625 రూపాయల బేసిక్ వేతనం నిర్ణయించి 900 నుండి 1000 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని విమర్శించారు. అలాగే టెండర్ గైడెన్స్ ప్రకారం 204 మంది కార్మికులు విధుల్లో ఉండాలని వాస్తవంగా అంతమంది కార్మికులు లేరని అనేక బోగస్ పేర్లు సృష్టించి మొత్తం బిల్లులు దండుకుంటున్నారన్నారు. ఇలాంటి కాంట్రాక్టర్ ఆగడాలతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని భరిస్తూనే అదనపు పని భారంతో నలిగిపోతున్న నేపథ్యంలో గత్యంతరం లేని పరిస్థితుల్లోనే కార్మికులు నిరవధిక ఆందోళనకు, అవసరమైతే సమ్మెకు దిగాల్సిన పరిస్థితి దాపురిస్తుందని వివరించారు. కనుక వైద్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి ఆగస్టు 15 లోపు కార్మికుల సమస్యలను పరిష్కరించి ఆందోళనను నివారించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ యూనియన్ నేతలు, కార్మికులు బి.చెన్నయ్య, జే. నరసింహ,మొగులయ్య, రంగన్న,బాలకోటి,ఎస్. దేవానంద్, బాలరాజ్,నరసింహ, రామకృష్ణ,యాదయ్య, అంజి, మన్యం,నైసన్, శ్రీను, అంజలయ్య, యుగంధర్ రెడ్డి, మల్లేష్, కృష్ణ, రాములు, రామస్వామి, రాఘవేందర్,మున్నా, పద్మ,సత్యమ్మ నాగమ్మ,సువర్ణ నాగలక్ష్మి,సునీత,సరోజ,లక్ష్మి,చంద్రకళ,వరలక్ష్మి,మల్లమ్మ, బాలమణి,ఇందిరా, జమున,రాధా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





మృతురాలి కుటుంబానికి మేఘారెడ్డి ఆర్థిక చేయూత

నవతెలంగాణ -పెబ్బేరు

మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామంలో గత వారం అనారోగ్యంతో మరణించించిన హరిజన రాములమ్మ కుటుంబ ధీన పరిస్థితిని గూర్చి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేత మేఘారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా,తక్షణమే స్పందించిన నేత వారి కుటుంబానికి తనవంతుగా, 5000/-(ఐదువేలు) ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ ను అందచేయాలని సూచించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నేతలు మృతురాలి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రంగన్న యాదవ్,సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ మహాదేవ్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ రమేష్, చంటి,ముష్టి శ్రీనివాస్ యాదవ్,శ్రీను,కోనేటి రాముడు,రవికుమార్,కావాలి విష్ణు,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈ గా నరసింహులు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల విద్యుత్ శాఖ ఏఈగా నరసింహులు బాధ్యతలు చేపట్టారు.శనివారం నాడు జడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ నాయకులతో కలిసి మదనాపురం మార్కెట్ కార్యాలయంలో విద్యుత్ ఏఈని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, జిల్లా రైతు బంధు సభ్యులు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, సర్పంచులు రామ్ నారాయణ,కురుమూర్తి,టికే కృష్ణ,మండల నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాంచందర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

• వనపర్తి జెడ్పీ చైర్ పర్సన్ లోక్‌నాథ్ రెడ్డి



నవతెలంగాణ -పెద్దమందడి

పెద్దమందడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు పై జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రంను గౌ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లోకనాథ్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గౌ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వసతులతో పాఠశాలలను అభివృద్ధి చేయటం జరుగుతుంది. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను, వర్క్ బుక్స్, యూనిఫామ్స్,నోట్ బుక్స్, మధ్యాహ్నం భోజనం ఇస్తున్నట్లు చెబుతూ, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించుటకు నిరంతరం ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వటం జరుగుతుందన్నారు. శిక్షణను సద్వినియెగం చేసుకొని, విద్యార్తులకు నాణ్యమైన బోధన ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి నెల పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించుకోవలని తెలియపర్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయశంకర్, నోడల్ అధికారి, ఉమాదేవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో బీపీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ వనపర్తి

చెవిలో పువ్వులు పెట్టుకొని గ్రామ పంచాయతీ కార్మికులు తమ నిరసన వ్యక్తులు వచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీబీ కార్మికుల చేపట్టిన సమ్మె శనివారానికి 31 వ రోజుకు చేరుకుంది. సమస్య మీరు దగ్గర వంట ఏర్పాటు చేసుకొని అక్కడే భోజనం చేశారు. ఈ సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఇస్తున్న వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవని, మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్టుగా రూ.15600 /-, రూ 19500/- ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టీపర్పస్ వర్కర్ పద్ధతి రద్దు చేయాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోసం జరుగుతున్న ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి పరిష్కారం చేయాలని ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, .,గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (%జక్మీుఖ% అనుబంధం) మండల అధ్యక్షులు హన్మంతు, నాయకులు పరశురాములు, శ్రీనివాసులు, బాలకృష్ణ ,స్వామి, రామ్ చంద్రయ్య డి. బాలయ్య,రాములు హునమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో సీఆర్టీల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానికులకు అందులోనూ గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఎస్ ఏ గణితము, సాంఘిక శాస్త్రము బోధించుటకు డిగ్రీ, బి.ఎడ్, టెట్ పేపర్- 2 కలిగిన వారు, ఎస్జిటి కోసం ఇంటర్, డీఎడ్, టెట్ పేపర్ వన్ ఉన్నవాళ్ల అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులను రాత పరీక్ష డెమో, మౌఖిక పరీక్షల ద్వారా ఎంపిక చేయబడుతుందన్నారు. ఆగస్టు 14వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు గజిటెడ్ ఆఫీసర్ తో అటస్టడ్ చేయించిన దరఖాస్తు కాపీలను జిరాక్సను అందజేయాలని సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా సమీకృత కలెక్టరేట్లోని రూమ్ నెంబర్ 118లో గిరిజన అభివృద్ధి అధికారికి అందజేయాలన్నారు. ఇతర సమాచారం కోసం 83091 83353 నెంబరును సంప్రదించాలని సూచించారు.

మట్టి రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ- వీపనగండ్ల.

మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో మట్టి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ విజయకుమార్, మండల రైతు బంధు అధ్యక్షులు ముంత, మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి పది లక్షల వ్యయంతో మట్టి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కురుమయ్య ,గ్రామస్తులు బాల్ రెడ్డి, నిరంజన్, శేఖర్ రెడ్డి, కాశీశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో విద్యుత్ అంతరాయం.

నవతెలంగాణ -పెద్దమందడి.

పెద్దమందడి మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆదివారం విద్యుత్ ఆదాయం ఉంటుందని పెద్దమందడి విద్యుత్ ఏఈ శనివారం ఒక ప్రకటనల్లో తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు వనపర్తి 220/132/33/కేవీ ఉపకేంద్రం లో సాధారణ మరమ్మత్తుల గూర్చి విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది. మండలంలోని అన్ని ఉపకెంద్రలకు విద్యుత్ సరఫరా వుండదు కావున పెద్దమందడి మండల విద్యుత్ వినియోగదారులందరు సహకరించగలరు వారు కోరారు.

మహాలక్ష్మి పథకం ప్రారంభించాలి

నవ తెలంగాణ- ఆత్మకూర్

అర్హులైన పేదలందరికీ ఐదు లక్షల రూపాయల వ్యంయేం తో గృహలక్ష్మి పథకం వెంటనే ప్రారంభించి దరఖాస్తుల స్వీకరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ డిమాండ్ చేశారు. అమరచింత పట్టణంలో మండల కేంద్రంలో జిఎస్ భవనంలో శనివారం జరిగిన మండల కమిటీ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ. అర్హులైన పేదలందరికీ ఐదు లక్షల రూపాయల వ్యంయేం తో గృహలక్ష్మి పథకం వెంటనే ప్రారంభించి దరఖాస్తుల స్వీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన సమావేశం గృహలక్ష్మి పథకం ను కేవలం వర్షాలను కూలిన ఇండ్ల వారికి మాత్రమే వర్తింప చేస్తామని మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎదవ చేశారు .కావున ప్రతి ఒక్కరికి అర్హులైన ప్రతి ఒక్కరికి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి దరఖాస్తు స్వీకరించాలని కోరారు . దళిత బందులు రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారందరికీ అందించాలని అన్నారు కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కే శంకర్, మహేందర్ ,బి కురువన్న, హనుమంతు పాల్గొన్నారు.



ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

• జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రిన్సిపాల్ రజని



నవతెలంగాణ- వనపర్తి

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రిన్సిపాల్, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి రజని విద్యార్థులకు సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని వసతి గృహాలను శనివారం ఆమె సందర్శించారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి వి రజని మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేయడం చట్టరీత్యా నేరం అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. 12 నుంచి 18 సంవత్సరాల లోపు విద్యార్థులు ఆకర్షణకు లోనవుతారని, అలా కాకుండా చదువు పై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు, అలాగే లైసెన్సులు లైసెన్సులు లేని వారు బైకులు నడపరాదని తెలిపారు. అలా చేస్తే పిల్లలతో పాటు తల్లిదండ్రులకు శిక్షలు పడతాయని వివరించారు. 18 సంవత్సరాల నిండిన తర్వాతే వివాహాలు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరితో సెల్ఫోన్ ఉండడం ఎంత అవసరమో వాటిని సక్రమంగానే వినియోగించడం కూడా అంతే అవసరమని తెలిపారు. చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. జీవితంలో మంచి ఉద్యోగాలు సంపాదించి ఆశయాలను నెరవేర్చుకోవాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

• ఘనంగా తల్లిపాల వారోత్సవాలు
• బాలింతలకు పాలు గుడ్లు బాలామృతం

నవ తెలంగాణ- కొత్తకోట

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం , బాలింతలకు పాలు గుడ్లు బాలామృతమని ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ అన్నారు. కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలో శనివారం అంగన్వాడి స్కూళ్లలో తల్లిపాల వారోత్సవాలు, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం అంగన్ వడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.



గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమానికి ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ చీరలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, సర్పంచ్ బుచ్చన్న, సూపర్వైజర్ భారతి, ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్లు, గ్రామ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

రేవల్లి : బండరాపాకుల గ్రామంలో అంగన్వాడీ రెండవ కేంద్రం శనివారం తెలంగాణ ప్రభుత్వం పోషకమైన ఆహార పదార్థాలు సరఫరా చేసింది.అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రేవల్లి సెక్టర్ సూపర్ వైజార్ నాగం సుజాత తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రజిత, కరుణ, లక్ష్మి, శాంతమ్మ, గ్రామ సర్పంచ్ పార్వతమ్మ, ఉప సర్పంచ్ రేణుక పాల్గొన్నారు.

వీపనగండ్ల : పౌష్టికాహారం తోనే ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ వరలక్ష్మి అన్నారు. మండల మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్లో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప, ఎంపీటీసీ, భాస్కర్ రెడ్డి, సిడిపిఓ, అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, కమల, సువర్ణ, సుగుణ బాయ్, మహేశ్వరి, ఎల్లమ్మ పాల్గొన్నారు

'పాల వడ్డీ రుణాలు అభయహస్తం డబ్బులు విడుదల చేయాలి '

కొత్తకోట : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పావుల వడ్డీ రుణాలను వెంటనే విడుదల చేసి మహిళా సంఘాలకు ఇవ్వాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కొత్తకోట మండల పరిధిలోని కానయపల్లి గ్రామంలో జరిగిన మహిళా గ్రూపుల సభ్యుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ప్రతి గ్రామంలో20 నుండి 30



వరకు గ్రూపులు కొనసాగుతున్నాయని వాటికి గత ఆరు సంవత్సరాల నుండి ప్రభుత్వము పావుల వడ్డీ రుణాలను ఇవ్వకపోవడంతో మహిళా గ్రూపులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా అభయ హస్తం డబ్బులు కూడా చెల్లించిన వారందరికీ తిరిగి ఒక డబ్బును ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వెంటనే నిధులను విడుదల చేసి అభయ హస్తం సభ్యులందరికీ నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళ గ్రూప్ సభ్యులు లక్ష్మీ, వెంకటమ్మ, నాగమ్మ, రాములమ్మ, వాళ్ళమ్మ, యశోద, కృష్ణవేణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఈర్లదిన్నె బూడిదపాడులో జెసి పర్యటన

నవతెలంగాణ- వనపర్తి

జూనియర్ పంచాయతీ సెక్రటరిల రెగ్యులరైజేషన్ లో భాగంగా శనివారం అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, డి.పి. ఒ సురేష్ కుమార్ ఇతర అధికారులు ఇర్లదిన్నే, బుర్దిపాడు గ్రామ పంచాయతీలలో పర్యటించి పంచాయతీ సెక్రటరీ పనితనం ప్రదర్శన సూచికలను పరిశీలించారు. హరితహారం, సెగ్రిగేషన్ షెడ్, కార్యాలయ రికార్డులు, నర్సరీలు పరిశీలించారు.



రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని నందిమల్ల ఎక్స్ రోడ్ దగ్గర శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధిలి రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. మండలంలో మస్తీపురం నుండి జూరాల ప్రాజెక్టు వరకు గత పుష్కరాల సందర్భంగా రోడ్డు నిర్మాణం కోసం 11 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆత్మకూర్ పెట్రోలు పంపు నుంచి మూలమల్ల మీదుగా జూరాల ప్రాజెక్టు వరకు ఎనిమిది కోట్ల రూపాయలు మొత్తం 11 కోట్ల రూపాయలు మంజూరు అయినవి,కానీ పనులు కొద్దిగా ప్రారంభించి కాంట్రాక్టర్లు రోడ్డు



వేయలేదని అందువలన ఈ ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. ఇదివరకు సందర్శించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగిందని అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిఎమ్మెల్యే స్పందించాలని కోరారు. అయితే ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే స్పందించడం లేదన్నారు. ఎందుకు స్పందిస్తలేదని తెలుపాలన్నారు. కాంట్రాక్టర్లు బడా కాంట్రాక్టర్లను వారితో పని చేయించలేకపోతున్నావా లేదా చేసే పనిలో మీకు కమిషన్ తక్కువగా వస్తుందా ,కమిషన్ ఎక్కువ అడిగినందుకే కాంట్రాక్టర్ వెళ్లిపోయారా అనే చర్చ కొనసాగుతుందని ఆయన అన్నారు .కావున ఇట్టి విషయంపై పది హేను రోజుల్లో పత్రికా ముఖంగా తెలియపరచాలని లేదంటే ఎమ్మెల్యే ఇంటిని, జిల్లా కలెక్టర్ కార్యాలయాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ ,మండల ప్రధాన కార్యదర్శి కురుమన్న, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి ,యువజన సంఘ నాయకులు శ్రీకాంత్, హరీష్ ,నాయకులు సత్యన్న, సత్యనారాయణ, రవి ,ముని గోవర్ధన్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత హక్కులు కాపాడాలి

• దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనిల్ కుమార్

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం వర్తక సంఘంలో వనపర్తి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మశన్న అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో దళితులపై దాడులు పెరిగినవని పేర్కొన్నారు .దేశంలో 80 శాతం మంది దళితులు బలహీన వర్గాలు ఉన్నారని వీరికి బడ్జెట్లో స్వల్ప కేటాయింపులు ఉన్నాయని దళితుల జనాభా రిత్యా రిజర్వేషన్లు 15 నుంచి 20 శాతానికి పెంచాలన్నారు. ప్రవేటులో కూడా



రిజర్వేషన్ అమలుపరచాలని పేర్కొన్నారు. దళితులు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇంకా తడికలు ,రేకుల ఇళ్లలో నివాసం ఉంటున్నారని, రాష్ట్రంలో అట్టి నివాసం ఉన్నవారికి పది లక్షలు ,కేంద్రం ఐదు లక్షలు ఇలా ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి కింద ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని జీవో నెంబర్ 58 59 ప్రకారం పిల్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .రాష్ట్రంలో దళిత బందుకు కోసం 17,750 కోట్లు కేటాయించారని, నియోజకవర్గానికి 1100 యూనిట్లు వస్తాయన్నారు. రాష్ట్రంలో 63 లక్షల కుటుంబాలు ఉన్నాయని అందరికీ చేరడానికి ఎంతకాలం పడుతుందని ప్రశ్నించారు. ఇంటికి కోరిక అన్న చందంగా దళిత బంధువు ఉందన్నారు. అలాగే దళితులకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు . రాష్ట్రంలో 2014 తర్వాత దళితులకు అసైన్డ్ భూములు నమోదు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తపరిచారు. కావున ప్రతి గ్రామంలో దళిత హక్కుల పోరాట సమితిని ఏర్పాటు చేసి హక్కుల కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి కే విజయ రాములు ,సహయ కా దర్శి లక్ష్మీపతి, వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, రాబర్ట్, మోషా ,భాస్కర్, కురుమయ్య, పెంటన్న, నరసింహ శెట్టి ,భరత్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ హైకోర్టు చారిత్రాత్మక తీర్పును అమలు చేయండి '

నవతెలంగాణ - కొత్తకోట

తెలంగాణ హైకోర్టు చరిత్రాత్మక తీర్పును అమలు చేయాలని కోరుతూ తల్లిదండ్రులు సందేపాగ స్వరూప, డేవిడ్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ మా అబ్బాయి ఇవాన్ రూడే బర్త్ సర్టిఫికేట్ కోసం 20.04.2019 న కొత్తకోట మున్సిపాలిటిలో దరఖాస్తు చేసుకునే సందర్భంగా 'కుల, మత రహిత' సర్టిఫికెట్ ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరామని తెలిపారు. అయితే బర్త్ సర్టిఫికెట్ విషయంలో జనన నివేదిక ఫారం నెం.1లో కాలం నెం 9లోని 'కుటుంబం యొక్క మతం' అనే కాలమ్ (9) నింపనందుకు స్థానిక మున్సిపాలిటీ అధికారులు మేము కోరిన విధంగా బర్త్ సర్టిఫికెట్ ఇవ్వడం కుదరదని, 'మతం అనేది కేవలం గణాంక సమాచారం' కోసమే అంటూ మాకు 22.04.2019లో సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కుల, మత రహితంగా ఉండాలని దండల పెళ్లి చేసుకున్న మేము మా పిల్లల్ని కూడా అదే అస్తిత్వంతో పెంచాలనీ అనుకున్నాం. అందుకనుగుణంగా మా డిమాండ్ గురించి పై అధికారుల్కైన అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. దీని గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని అప్పటి కలెక్టర్ నుండి సమాధానం రావడంతో మేము అనివార్యంగా హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. 2019 ఏప్రిల్ 28న మేము వేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్, జస్టిస్ అభిషేక్ రెడ్డితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ చేపట్టిందని. మా డిమాండ్‌పై కౌంటర్ దాఖలు చేయాలని జనన మరణ ధ్రువీకరణ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శికి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శికి, కొత్తకోట మున్సిపాలిటీ అధికారులకు నోటీసులు జారీ చేసిందని గుర్తు చేశారు. తదుపరి విచారణకు నాలుగు వారాల గడువు విధించగా కరోనా కారణంగా అది గత కొన్ని నెలలుగా వాయిదా పడుతూ వచ్చిందని అన్నారు. అత్యవసరంగా మా కేసును విచారించాలని మా తరఫున సీనియర్ న్యాయవాదులు ఎం. వెంకన్న, డి. సురేష్ కుమార్‌లు బాబు జన్మించి మూడేళ్ల అవుతున్న ఇప్పటికీ బర్త్ సర్టిఫికేట్ ఇవ్వడంలేదన్నారు. . ఈ సందర్భగా ఆ తీర్పు కాపీతో పాటూ ఇతర వివరాలను మేము జతచేసి మా అబ్బాయికి సంబంధిత బర్త్ సర్టిఫికేట్ ఇవ్వవలని కమిషనర్ కు కోరారు.

వరద బాధితులకు సీపీఐ(ఎం) ఆర్థిక సహాయం



నవతెలంగాణ -వనపర్తి

రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల కోసం సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు సహాయ నిధి సేకరించారు. ములుగు జిల్లా వరద బాధితుల కోసం సేకరించిన నిధులను సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీకి అందజేసినట్లు జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందజేయడంలో స్థానిక ప్రజా వైద్యశాల ప్రముఖ వైద్యుడు డాక్టర్ మురళీధర్ 100 బెడ్ షీట్లను అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజల క్షేమం కొరకు వాహనాల తనిఖీలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ప్రజల క్షేమం కొరకే వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మద్యం తాగి వాహనాలను నడపడం ద్వారా అధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ విధంగా కట్టడి చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడడం జరుగుతుందని కాలం చెల్లినటువంటి బండ్లను నడపడం ద్వారా సమస్యలు ఎదురై ప్రమాదాలు ఏర్పడతాయని నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడపరాదని జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో శుక్రవారం రాత్రి పలు వాహనాలను తనిఖీలు చేశారు. 23 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ఆమె తెలిపారు.

ఘనంగా మల్లిఖార్జున్ జయంతి

నవతెలంగాణ - మదనాపురం

పేదల ప్రజల అభివృద్ధికి కృషి చేసిన నిరంతర శ్రామికులు కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ మల్లిఖార్జున్ అని పీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు.దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి హైదరబాద్ లోని గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ లో మల్లిఖార్జున్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణలో పాల్గొని నివాళి అర్పించి మాట్లాడారు.ఉమ్మడి ఏపిలో పిసిసి అధ్యక్షులుగా పనిచేసి,మహబూబ్ నగర్ పార్లమెంటరీ సభ్యులుగా కొనసాగుతూ అన్ని నియోజకవర్గాల అబివృద్ధికి,ప్రజా సంక్షేమానికి పాటుపడ్డ గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో మదనాపురం,కొత్తకోట, అడ్డాకుల,మూసపేట్, దేవరకద్ర,సిసి కుంట, బూత్పూర్ మండలాల నాయకులు, పాల్గొన్నారు.

మృతరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -పెద్దమందడి.

పెద్దమందడి మండల పరిధిలోని మంగంపల్లి గ్రామంలో శాంతమ్మ అనే మహిళ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ మంత్రి డా. జి.చిన్నారెడ్డికి వెంటనే స్పందించి పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పెంటన్న యాదవ్ ద్వారా, అంత్యక్రియల నిమిత్తం రూ,5000/- పంపించారు.పెంటన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మంగంపల్లిలోని మృతురాలి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, పెద్దమందడి గ్రామ అధ్యక్షులు త్రినాథ్, సుదర్శన్ రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, అల్వాల ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, మంగంపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి సహాయం అందజేత

నవతెలంగాణ -పెద్దమందడి.

పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో గతవారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రాములు నాయక్ ఇల్లు ఒకవైపు కూలిపోవడంతో విషయం తెలుసుకున్న వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబానికి వంట సామాగ్రి, దుప్పట్లు, ఇంటి పై భాగంలో కప్పుకోవడానికి ప్లాస్టిక్ కవర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సొసైటీ సభ్యులు అహ్మద్, సర్పంచ్ బి.రమేష్ , పంచాయతీ సెక్రటరీ ఇస్రాత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి చెరువులో శవం లభ్యం

నవతెలంగాణ - రేవల్లి

గొల్లపల్లి గ్రామ చెరువులో శవం లభ్యం ఘటన వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని చెన్నారంలో శనివారం చోటుచేసుకున్నది. ఏఎస్ఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం చెన్నారం గ్రామనికి చెందిన బీరయ్య కుమారుడు గోపాల శివ లింగం(38) ఇతను ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ ఎంప్లాయ్ గ హైదరాబాద్ అంబర్‌పేటలో పని చేస్తున్నాడు, ఈనెల మొదటి తారీఖున గోపాల శివ లింగం డ్యూటీ దిగి ఇంటికి రాకపోవడంతో, ఆందోళన చెందిన భార్య " భర్త ఆచూకీ " కోసం వెతికిన దొరకపోవడంతో బుధవారం రోజున అంబర్‌పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది, శనివారం గొల్లపల్లి గ్రామంలో " మొగుల చెరువు " దగ్గర ప్యాకెట్ మనీ అటుగా వెళుతున్న రైతుకు దొరికింది. వెంటనే గొల్లపల్లి చెరువు దగ్గరికి చేరుకొని, అతని కోసం చెరువులో దిగి గాలింపగా, గోపాల శివ లింగం శవమై దొరకడంతో, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.ఏఎస్ఐ మల్లయ్య కేసు నమోదు చేశారు.

నేడు యాదవ విద్యావంతుల రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ వనపర్తి రూరల్

నేడు యాదవ విద్యావంతుల వేదిక జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం చాణక్య స్కూల్ ప్రక్కన సతీష్ యాదవ్ గృహంలో ఉదయం 11 గంటలకుఉంటుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చిలకని వెంకట్ యాదవ్ వివిధ యాదవ సంఘాల రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని యాదవ విద్యావంతుల వివేకవంతుల వేదిక మరియు ఐక్యవేదికల అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ముంచుకొస్తున్న తరుణంలో యాదవుల రాజకీయ ఆర్థిక సాంస్కృతిక వాటా కోసం ఉద్యమించాలనె లక్ష్యంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న యాదవ సంఘాలన్నిటిని ఏకతాటిపైకి తెచ్చి మన జాతీయ రాజకీయ ఆర్థిక సంస్కృతిక సమానత్వం సాధించే బాధ్యతతో యాదవ విద్యావంతుల వేదిక రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం ఉంటుందన్నారు. సమావేశానికి యాదవ్ లు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
3
ఆదివారం 06 ఆగస్టు 2023



అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



కోడేరు : మండల పరిధిలోని బావాయిపల్లి గ్రామపంచాయతీని అదనపు కలెక్టర్ కుమార్ దీప్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, పల్లె ప్రకృతివనం, క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీలు చేశారు. గ్రామంలో శుభ్రత ఇలాగే ఎప్పటికీ ఉండాలని గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్‌కు ఆదేశించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలో ని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పాలమూరు మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావుకు తెలుసుకొని వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ రూ.5వేల ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరయ్య, చిన్నకారుపాముల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీను, శ్రీశైలం మదిలేటి కురుమయ్య, రహీం, చింతలపల్లి భాస్కర్‌రెడ్డి, బాలస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పెల్ బీ కాంపిటీషన్ నిర్వహణ



అచ్చంపేట : బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో మొదటి శనివారం సందర్భంగా విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై అవగాహన పెంపొందించడానికి విద్యార్థులను ఆరు గ్రూపులుగా చేసి వారికి స్పెల్ బీ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన గాజుల గౌతమ్ గ్రూప్ విద్యా ర్థులు మొదటి బహుమతి, నడిగడ్డ కిరణ్ గ్రూప్ రెండవ బహుమతి పొం దారు. వీరికి ఉపాధ్యాయులు బాలమణి, వెంకటేష్ పెన్నులు బహుమతిగా ఇచ్చి అభినందించారు. మిగతా గ్రూపు విద్యార్థులు నిరాశ చెందకుండా తరువాత జరగబోయే కాంపిటీషన్‌లో విజయం సాధించేలా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ స్పెల్ బీ కాంపిటీషన్ వల్ల విద్యార్థుల్లో ఇంగ్లీష్ పదజాలం అభివృద్ధి చెంది భాషపై అవగాహన పెరుగుతుందన్నారు. ఇప్పుడున్న డిజిటల్ యుగంలో ఇంగ్లీష్ భాష ప్రాధాన్యత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఇంగ్లీష్‌ని బాగా నేర్చుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఎస్సై వి.సతీష్‌కు సన్మానం



తెలకపల్లి : మండల ఎస్ఐగా వి.సతీష్ నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం మండల బీఎస్పీ నాయకులు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు ఆర్‌కే.శివశంకర్, ఉపాధ్యక్షులు భీమ్ పాగ్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బాల్‌నాగయ్య, మహిళ నాయకులు సృజన, బీఎస్పీ నాయకులు విష్ణువర్ధన్, రామస్వామి, శివకుమార్, దశరథం, రజనీకాంత్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించని వైద్యులు



కోడేరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శని వారం వైద్యులు ఎవరూ లేకపోవ డంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చా యి. సీపీఐ(ఎం) గ్రామ కార్యద ర్శి పీ.రవి వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు ఎవరూ లేరని విలేకరులకు తెలిపారు. వైద్యులు సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ఉప్పునుంతల : మండల కేంద్రంలో కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినా డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన అభివృద్ధి పనుల గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా సైనికుల్లాగా పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశించారు. అదేవిధంగా ఉప్పునుంతల మండల కేంద్రంలో బీఆర్ఎస్, బీజేపీ విధి విధానాలు నచ్చక 30మంది నాయకులు, కార్యకర్తలు, యువకులు, మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరినా మాజీ వార్డు మెంబర్ మధునాగుల తిరుపతయ్య, శవ్వా శ్రీను, మధునాగుల పర్వతాలు, కుర్వ బాలయ్య ఆచారి, చెన్నయ్య మెడమోనిబలరాం, కొత్త మల్లారెడ్డి, తిరుపతయ్య, ఆంజనేయులు, మున్నా, మేకల బలరాం, యువ నాయకులు దొంతు మహేష్, అర్షవర్ధన్, మల్లేష్, మెడమోని వెంకటేష్, అంపటి సైదులుకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తాలుకా, మండల యువనాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల, బడుగు బలహీన వర్గాల పెన్నిధి కాంగ్రెస్

తెలకపల్లి : పేద ప్రజల, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి కుమారుడు రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరినా సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం దేహం

బిజినేపల్లి : మండలంలోని కారకొండ గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధుల నుండి రూ.10లక్షల వ్యయంతో సీసీరోడ్లను ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ భూమిపూజ చేసి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం చేయడం వలన మురుగునీరు చెత్తాచెదారం లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు ఏతః బసవలింగం పాల్గొన్నారు

ఇంటింటికి కాంగ్రెస్ హామీల ప్రచారం

బల్మూరు : మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి రైతు డిక్లరేషన్ హామీలను పంచుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలోని గట్టుతుమ్మెన్ గ్రామంలో శనివారం హాత్సే జోడోయాత్ర కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరిగి కాంగ్రెస్ ప్రచార హామీలను కరపత్రాలను పంచుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొంటున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పెద్దపల్లి ఎంపీపీ

పెద్దకొత్తపల్లి : పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగపురి విష్ణు శనివారం హైదరాబాదులోని గాంధీభవన్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కే.సి.వేణుగోపాల్, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారితోపాటు మండలంలోని ప్రస్తుత సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకప్పుకున్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-వెల్దండ

నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు చేపట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున యువజన కాంగ్రెస్ నాయకులను వెల్దండ మండల పోలీసులు శనివారం ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్ , రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర శీను, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొండల్ యాదవ్, ఆంజనేయులు, నాయకులు ఉన్నారు.

గొల్ల, కురుమలకు గొర్రెడల పంపిణీ

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని కారుకొండ గ్రామంలో గొల్ల కురుమలకు ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో వెనుకబడిన గొల్ల కురుమలకు ఆర్థికంగా ఎదగాలని గొర్రెలను పంపిణీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి శ్రీశైలం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పులేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ హాస్టళ్లకు సొంత భవనం నిర్మించాలి



వంగూరు : ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర 4వ రోజు వంగూరు మండల కేంద్రానికి చేరుకుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. హాస్టల్ విద్యార్థులు మరుగుదొడ్లు బాత్రూమ్స్ లేక విద్యార్థులు బయటికి వెళ్తున్నారన్నారు. వార్డెన్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, శిథిలావస్థలో ఉన్న బీసీహాస్టల్‌కు వెంటనే సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కేజీబీవి విద్యార్థులకు కిడ్స్ బాక్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా మెరుగుపడితే పేద పిల్లల ఉన్నత పిల్లల బతుకులు ఉన్నత శిఖరాలకు ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. కాంట్రాక్ట్‌గా పనిచేస్తున్న కేజీబీవి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని వాళ్ళు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

జీపీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

తెలకపల్లి : జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిం చి సమ్మెను విరమింప చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీని వాస్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టి న సమ్మె శనివారం 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తెలకపల్లి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెతో, ముసురు వర్షాలతో గ్రామాలలో పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయ న్నారు. ప్రభుత్వం పట్టింపులకు పోకుండా వెంటనే తగిన చర్యలు తీసుకుని జీపీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేయాల ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షు లు తుమ్మ మహేష్, మండల సీపీఐ(ఎం), సీఐటీ యూ నాయకులు వివిధ గ్రామాల గ్రామపంచాయ తీ కార్మికులు పాల్గొన్నారు.



బల్మూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శనివారం 31వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో శనివారం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె 31వ రోజుకు చేరుకున్నది. మా కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వాలని రెగ్యులరైజ్ చేయాలని విన్నవించుకున్న మా పట్ల నిర్లక్ష్యం వీడి మా న్యాయమైన డిమాండ్ల పైన కనికరించకుండా చిన్న చూపు చూస్తుందని ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె కొనసాగిస్తామని సమ్మెలో పాల్గొని తెలిపారు.



కోడేరు : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు జులై 6 నుంచి నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్‌కు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం త్వరగా స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు.



వంగూరు : మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేస్తున్న ధర్నాలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య, లింగమయ్య పాల్గొని మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా నాయకులు లక్ష్మణ్‌గౌడ్, వేదమూర్తి, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రోజుకు 31వ రోజుకు చేరుకుంది. సమ్మెలో బాగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా బయలుదేరి పాత పోలీస్ స్టేషన్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షులు సిద్దయ్య గ్రామపంచాయతీ కార్మికులు బిచ్చన్న, నరసింహ, ఆనంద్, నరసింహ, గణేష్, ఎస్.రాములు, జంపులు, రాజు, ఉదయ్‌కుమార్, ఏ.మల్లేష్, మహేష్, సిద్ధిరాములు, కాసిం, రవి, రాఘవేందర్, సంఘముని రాములు, సాతాపూర్ లక్ష్మయ్య, ఎల్లమ్మ, చేన్నమ్మ, గౌరమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడి స్కూలు స్వీపర్ల నిరసన

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్‌లలో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ నుంచి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాలో బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కేసరి చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 160మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో 40రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల బ్రతుకు భారంగా మారిందన్నారు. దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోయారన్నారు. జీవితాంతం విధులు నిర్వహిస్తూ మరణించిన స్వీపర్ల కుటుంబాలకు కనీసం పెన్షన్ సౌకర్యం కూడా లేదన్నారు. తెలంగాణ వస్తే మా ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఆశపడ్డ స్కూల్ స్వీపర్ల కునిరాశ మిగిలిందన్నారు. పాఠశాలలో అన్ని పనులను స్వీపర్లతోనే చేయిస్తున్నారన్నారు. చాలా ప్రాంతాల్లో బ్రతుకు బండి కొనసాగించలేక చాలామంది స్కూల్ స్వీపర్లు గంటకు ఉరేసుకొని చనిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఆవేదన



వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందిం చి ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించి, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, చనిపోయిన ఉద్యోగి స్థానంలో వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలో స్కూల్ స్వీపర్ల సమస్యలపై చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరిగౌడ్, వెంకటయ్య గౌడ్, అర్జున్ మామదళ్లి రామస్వామి, నారాయణ గౌడ్, వెంకటయ్యగౌడ్, నారాయణ, నిరంజన్, పుల్లయ్య, జయమ్మ, అలివేలమ్మ, రామలక్ష్మమ్మ అర్ధారళి, నారాయణ, ఈశ్వరమ్మ, రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేత



కందనూలు : తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన పంటలు సర్వం కోల్పోయిన ప్రజల బాధలు తీర్చాలని, వారికి నష్టపరిహారం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తీవ్రమైన వర్షాలు పడి ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి వరద ప్రభావిత ప్రాంతాల్లో కూడా పర్యటించకపోవడం కేవలం ఎన్నికల ఏజెండాగా ముఖ్యమంత్రి పర్యటించడం ప్రజల యొక్క ఆర్థిక బాధలు ఏ విధంగా పరిష్కరించగలతారని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 కోట్ల నష్టపరిహారం వెంటనే రైతులకు అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంపల్లి అశోక్, జిల్లా నాయకులు పొదిల రామయ్య, నాయకులు కేతపల్లి సత్యనారాయణ, తిరుపతయ్య, వెంకటస్వామి, బాలస్వామి, కృష్ణయ్య పాల్గొన్నారు

వంగూరు : తెలంగాణలో ఈటీవల్ల విస్తృతంగా వర్షాలు పడడంతో ఎంతోమంది ఇండ్లు కూలిపోయి వరద బాధితులు చనిపోయిన సంఘటనలు కూడా చాలా ఉన్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి, ఆధ్వర్యంలో శనివారం వంగూరు మండల కేంద్రంలో వరద బాధితులను ఆదుకోవాలని ఉద్దేశంతో ముందుకు వచ్చి దుకాణాలను తిరిగి డబ్బులు వసూలు చేశారు. కార్యక్రమంలో రామస్వామి లక్ష్మయ్య రామస్వామి ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : గత నెలలో కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు,



ఆదివాసుల గుడిసెలు నీట మునిగిపోయి నిరాశ్రయులు అయ్యారు. ములుగు జిల్లా ముంపు ప్రాంతాల నిరాశ్రయులకు నిత్యవసర సరుకులు అందించేందుకు తమ వంతు సహాయంగా కొల్లాపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి సాయికుమార్ సహాయ సహకారాలతో శనివారం మండల కేంద్రంలోని కిరాణా షాపులు, వస్త్రాల షాపులు, రైస్ మిల్లు, టిఫిన్ సెంటర్లో, మెకానిక్ షాపులు, జనరల్ స్టోర్లలో ముంపుకు గురైన ప్రజల కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వస్తువుల సేకరణ చేపట్టారు. సరుకులను త్వరలోనే ములుగు జిల్లాకు వెళ్లి ముంపుకు గురైన నిరుపేద లకు, చెంచులకు, కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్లు పగడాల నాగబాబు, చెన్నకేశవులు, యువజన కాంగ్రెస్ నాయకులు గుంటి శివసాగర్, పుట్ట మహేష్‌బాబు, గడ్డి గోపుల రమేష్, కావలి రాములు, శంకర్, రాజు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థాలను పెంచేందుకు తొలిమెట్టు

కందనూలు : ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను మరింతగా పెంపొందించేందుకు తొలిమెట్టు (ఎఫ్‌ఎల్ఎన్) కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సమర్థవంతంగా అమలు చేసి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు గణిత సబ్జెక్టుపై తొలిమెట్టు శిక్షణ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1-7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పెంపొందించేందుకు ఈ విద్యా సంవత్సరంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని తంగతి గదిలో పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రణాళికలు రూపొందించి, పిల్లలను భాగస్వామ్యం చేస్తూ విద్యా బోధన కొనసాగించాలని ఆయన సూచించారు. గత సంవత్సరం పాఠశాలల్లో అమలు చేసిన తొలిమెట్టు కార్యక్రమం ద్వారా 25శాతం మేరకు గణితంలో 20శాతం తెలుగు, ఆంగ్లంలో సామర్థ్యాలు సాధించామని, ఈ విద్యా సంవత్సరం అన్ని సబ్జెక్టుల్లో 100శాతం సామర్థ్యాలు సాధించేలా గణనీయమైన మార్పు కోసం ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఒకటి నుండి ఐదు తరగతుల వరకు ఈ విద్యా సంవత్సరం కొత్తగా అందించిన వర్క్ బుక్‌ల ద్వారా రీడింగ్, రైటింగ్ ఎబిలిటీలను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యా



లను ట్యాబుల్లో నమోదు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల విద్య పూర్తి చేసేసరికి విద్యార్థులంతా తరగతుల వారీగా ఆయా సబ్జెక్టుల్లో నిర్దేశించిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలను సాధించేలా కృషి చేయాలని సూచించారు. శిక్షణా తరగతుల్లో సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా అసిస్టెంట్ స్టాటిస్టికల్ కో-ఆర్డినేటర్ మురళీధర్‌రెడ్డి, కోర్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లశెట్టి, ఆర్పీలు శ్రీనివాసచారి, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రాజేష్‌రెడ్డి



బిజినేపల్లి : ఢిల్లీలో ఏఐసీసీ అధినేత మల్లికా ర్జున్ ఖార్గే అధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తనయుడు డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డికి నియోజక వర్గానికి భారీ బైక్ ర్యాలీతో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని మంగనూర్ సమీపం లోని చేగుంట గేట్ వద్దకు చేరుకున్న కూచకుళ్ళ రాజేష్ రెడ్డిని శనివారం నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మంగనూర్ వరకు ర్యాలీగా వచ్చి డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బిజినేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్ర హాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. అక్కడ నుంచి ర్యాలీగా నాగర్‌కర్నూల్ వైపు వెళ్లారు. కూచుదుళ్ల రాజేష్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో నియోజక వర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు నూతనోత్సవం వచ్చినట్లైంది. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మహ్మద్ హబీబ్, మలిశెట్టి మె కటస్వామి, అమృత్ రెడ్డి, ఆంజనేయులు, గంగనమోని తిరుపతయ్య, కొడిదల రాము, కటికె శ్రీను, నజీర్ ఉన్నారు.

'నాగర్‌కర్నూలు గడ్డమీద నీలి జెండా ఎగరేస్తాం'



కందనూలు : నాగర్‌కర్నూల్ గడ్డమీద రాబోయే ఎన్నికల్లో నీలిజెండా ఎగరేస్తామని బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ అసెంబ్లీ బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ హాజరు అయ్యారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ పార్టీ సీఎం అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. అయితే బీఎస్పీ సీఎం అభ్యర్థిగా డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌ను అధికారికంగా ప్రకటించారని తెలిపారు. డా.ఆర్ఎస్పీ నాయకత్వంలో రాష్ట్రములోని నూటికి 99శాతం ఉన్న పేదలంత ఏకం అవుతున్నారని, రాబోయే ఎన్నికల్లో పేదల సంక్షేమ రాజ్యం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే నాగర్‌కర్నూలు మండల నూతన అధ్యక్షులుగా దాసరి వెంకటేష్‌ను, ప్రధాన కార్యదర్శిగా కుసునూర్, అంజీలను ఎన్నుకున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంఛార్జ్ అంతటి నాగన్న, అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి రాంచందర్, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, కోశాధికారి ఆనంద్, జిల్లా రైతు సంఘం కన్వీనర్ కొట్ర బాలు, మండలాల అధ్యక్షులు శివ, లక్ష్మణ్, సురేందర్, మండల నాయకులు బాల నాగులు, శివ కృష్ణ, మాసన్న, నాగార్జున, అంజి, రమేష్, మహిళ నాయకురాలు సృజన, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పాల్గొన్నారు.

ఉమాదేవికి డాక్టరేట్



కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన రసాయనశాస్త్ర అధ్యాపకురాలు ఉమాదేవికి రాజస్థాన్ రాష్ట్రంలోని సన్‌రైజ్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా ప్రధానం చేసినట్లు వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమాదేవి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో రసాయనశాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉమాదేవి An Innovation solution for water pollution problems by using activated Carbonsపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పీహెచ్‌డీ పట్టాను పొందారు. ఉమాదేవి డాక్టర్ నరేష్, ప్రతాప్ దిశా నిర్దేశంలో ఈ పరిశోధనను కొనసాగించారు. ఉమాదేవికి డాక్టరేట్ పట్టా లభించడం పట్ల కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు నాగర్‌కర్నూల్ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తన పరిశోధనకు సహకారం అందించిన డాక్టర్ నరేష్, ప్రతాప్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిపాలలో రోగ నిరోధక శక్తి అధికం

నవతెలంగాణ-ఉప్పునుంతల



మండలం పరిధిలో తాడూరు గ్రామంలో శనివారం ఒకటోవ అంగన్వాడి సెంటర్లో తల్లిపాలపై అవగాహనపై ఐసీడీఎస్ సూపర్ వైజార్ అమ్ముతమ్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుంది. ముర్రుపాలు ఇవ్వడం వలన మొదటి టీకా అని తెలిపారు. తప్పనిసరిగా బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలన్నారు. తప్పనిసరిగా 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని తెలిబీపారు. ఆరు నెలల వరకు ఎటువంటి పానీయాలు ఇవ్వరాదని, 6 నెలల తరువాత అదనపు ఆహారము ఇస్తూ కనీసము రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. తల్లులు ప్రతిరోజూ తప్పనిసరిగా స్థానికంగా దొరికే పండ్లు కూరగాయలు తినాలని తెలిపారు. అలా తిన్నప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.కార్యక్రమానికి ఆశా కార్యకర్త హేమలత, అంగన్వాడి టీచర్ విమల, గర్భిణీలు, బాలింతలు హాజరు అయినారు.

కోడేరు : మండలంలోని పసుపుల, కోడేరు, గుట్ట కోడేరు-5 అంగన్వాడి సెంటర్‌లలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ శోభారాణి హాజరై మాట్లాడారు. 0-6నెలల పిల్లలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహారము బాలామృతం ఇవ్వాలని, పాలు ఇవ్వడం ద్వారా తల్లులకు ఎటువంటి అందము పోదని, ఇది ఒక అపోహని ఆమె తెలిపారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడి, టీచర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బిల్లును గవర్నర్ ఆమోదించనందుకు నిరసన

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్ :



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో శనివారం ఆర్టీసి డిపో ముందు ఆర్టీసి కార్మికులు 2గంటల పాటు నిరసన చేశారు. కు పిలుని చ్చిన ఆర్టీసీ యూనియన్ నేతలు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసి కార్మికుల భవిష్యత్తును దృష్టి లో పెట్టుకొని సీఎం కేసీఆర్ ఆర్టిసి కార్పో రేషన్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి కార్పొరేషన్ ను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నామని ప్రకటించి రాష్ట్ర గవర్నర్ కార్యాలయానికి బిల్లును పంపిస్తే ఆమోదించక పోవడం దుర్మార్గమని, అందుకు నిరసనగా యూనియన్ పిలుపు మేరకు రెండు గంటలు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, బిల్లును ఆమోదించక పోతే యూనియన్ పిలుపు మేరకు గవర్నర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కూడా వెనుకాడమని నేతలు అన్నారు. ఆర్టీసీ బిల్లును గవర్నర్ ఆమోదించాలని కోరుతూ అచ్చంపేటలో బస్ లను నిలిపివేసి నిరసన తెలిపిన ఆర్టీసీ కార్మికులు.

కొల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ సంస్థను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనానికి అడ్డుపడితే సహించేది లేదని కార్మికులు హెచ్చరిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు జంగ్ సైరన్ మోగించారు. ఆర్టీసీ విలీనం బిల్లును గవర్నర్ తమిళిసై ఆమోదించకుండా తమ వద్దే అట్టిపెట్టుకోవడాన్ని నిరసిస్తూ 2గంటల పాటు బస్సులను నిలిపివేశారు. తెల్లవారుజామున ఉదయం 4.30గంటల నుంచి కొల్లాపూర్ బస్సులు కదలకపోవడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు బస్సులు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

ఏఎన్ఎంలకు ఈసీ, సెకండ్ పరీక్షలు నిర్వహించొద్దు

- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-కందనూలు



ఏఎన్ఎంలకు ఈసీ, సెకండ్ పరీక్షలు నిర్వహించొద్దని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ అన్నారు. మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సెకండ్ ఏఎన్ఎం చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమం లో అక్రమ అరెస్టులకు నిరసనగా శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సమాచారాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా జేసీ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్య దర్శి చిన్నపాక శ్రీనివాసులు, సెకండ్ ఏఎన్ఎంల జిల్లా నాయకురాలు పర్వీనా, హిమబిందు, యాదాబాయి, బుజ్జి, ఈసీ, ఏఎన్ఎం, నాయకురాలు నిరంజ నమ్మ, పరిమిల, జ్యోతి, రామలింగమ్మ, ఈసీ సెకండ్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తెలకపల్లి : ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు అందిస్తున్న సెకండ్ ఈసీ సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు సీపీఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎంలు నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ తెలకపల్లి కార్యదర్శి వేనేపల్లి రవీందర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేశమోని ఆంజనేయులు, పోస్టల్ ఎంప్లాయిస్ శంకర్, ఈసీ సెకండ్ ఏఎన్ఎంలు నిరంజనమ్మ, ప్రమీల, పుష్ప, సుగుణ, శాంతా, శ్రీదేవి, రాధా, బాలమణి పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేకానికి నిదర్శనం బైక్ ర్యాలి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలో శనివారం కూచుకుల్ల రాజేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో బైకు, కార్ల ర్యాలీ నిర్వహించారు. రాజేశ్వర్‌రెడ్డి ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని శనివారం చేగుంట గేటు నుండి బైక్ ర్యాలీతో నియోజకవర్గంలో అడుగు పెట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అధిక మొత్తంలో పాల్గొని ఆయనకు దాదాపుగా 2వేల బైకులతో స్వాగతం పలికారు. అదే విధంగా మంగనూరు గ్రామంలో జెండాను ఆవిష్కరించి ర్యాలీని కొనసాగించారు. బిజినేపల్లి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు గజమాలతో స్వాగతం పలికారు.

గొల్ల, కురుమలను ఆదుకోవడం ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని కారుకొండ గ్రామంలో గొల్ల, కురుమలకు ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేశారని, కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఇటీవల కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తనయుడు రాజేష్‌రెడ్డి చేరారు. ఢిల్లీలోలో చేరిన అనంతరం శనివారం నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చేగుంట నుండి ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడం హర్షనీయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సభను విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేసిన పెద్ద ఎత్తున కార్యకర్తలు తండ్రి రావడం విజయానికి నాంది అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల 4
ఆదివారం 06 ఆగస్టు 2023

కోర్టు విధులు పకడ్బందీగా నిర్వర్తించాలి

• అదనపు ఎస్పీ రవి



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఆయా కేసులలో నిందితులకు శిక్షణ పడటం లో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారుల పాత్ర కీలకం అని అందుకు కోర్టు డ్యూటీ అధికారులు ప్రతి రోజు వారీ వర్క్ ను రివ్యూ చేసుకోవడం తో పాటు ట్రయల్ కేసులలో సాక్షులను హాజరయ్యేటట్లు చూడటం, బ్రీఫింగ్ చేయడం వంటివి పకడ్బందీగా చేయాలని జిల్లా అదనపు ఎస్పీ రవి కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ కె. సృజన ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కోర్టు లైసన్ అధికారులకు, కోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు శనివారం కోర్టు వర్టికల్ మీటింగ్ నిర్వహించారు.జిల్లా లో నమోదు అవుతున్న కేసులలో నిందితులకు శిక్షల శాతం పెంచేందుకు , ఎప్పటికప్పుడు సమ్మన్స్ సర్వ్ చేయడం, ఆయా కేసులలో ఎప్పటికప్పుడు సీజ్ చేసిన ప్రాపర్టీని కోర్టు లో ప్రవేశపెట్టడం తదితర అంశాల గురించి సంభందిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ చార్జీ షీట్ అయిన అన్ని కేసులలో ఎప్పటికప్పుడు ప్రాపర్టీ ని కోర్టు లో ప్రవేశపెట్టాలని, సమ్మన్స్ ను పెండింగ్ లేకుండా సర్వ్ చేయాలని అన్నారు. కోర్టు డ్యూటీ అధికారులు ప్రతి రోజు విధులకు హాజరై కోర్టు లో రోజు వారీ వర్క్ ను రివ్యూ చేసుకోవాలని అన్నారు. ఎప్పటికప్పుడు కోర్టు లలో జరిగే యాక్టివిటీస్ తెలుసుకుంటూ ఉండాలని అన్నారు. చార్జీ షీట్ అయిన కేసులలో %జజ% నెంబర్లు పొందాలని సూచించారు. ట్రాయల్ నడిచే కేసులలో సాక్షులు హాజరయ్యేటట్లు చూసుకోని పకడ్బందీగా బ్రీఫింగ్ చేయాలని అన్నారు. ఆయా కేసులలో నిందితులకు శిక్షల శాతం పెంచేందుకు కృషి చేయాలని, ఆయా కేసుల్లో నిందితులకు శిక్షలు పడటం ద్వారా పోలీస్ శాఖ పై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందని అన్నారు. మంచి పని తీరు కనబరిచిన అధికారులకు రివార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని కోర్టు డ్యూటీ అధికారులకు తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల డిస్పోసల్ వివరాలు ఎప్పటికప్పుడ తెలుసుకోవాలని సూచించారు. పొక్సో కేసులలో సమ్మన్స్ సర్వ్ అయితే ఆ వివరాలు భరోసా లీగల్ అధికారికి తెలియజేయాలని , గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సి, ఎస్టీ కేసులలో నిందితుల కు సంబందించిన సమ్మన్స్ ను పెండింగ్ లేకుండా సర్వ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీ ఆర్బీ ఇన్స్పెక్టర్ రామ స్వామి , ఐటీ సెల్ ఎస్సై రజిత, లైసనింగ్ అధికారులు ఎస్సై రషీద్, ఏ.ఎస్సై నరసింహులు అయా పోలీస్ స్టేషన్ ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గట్టు ఇంచార్జి గా బల్గెర ఏసన్న

నవతెలంగాణ- గట్టు



ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ ఆదేశానుసారం ,జిల్లాలోని అన్ని మండలాల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ నాయకుల అత్యవసర సమావేశం గద్వాలలోని టీఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశ ముఖ్య ఉద్దేశం అన్ని మండలాల్లో గ్రామాలలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా గట్టు మండలానికి ఇంచార్జిగా బల్గేర ఏసన్న ని జిల్లా కమిటీ ఏకగ్రీవంగా నియమించారుఈ సందర్భంగా నూతన గట్టు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బల్గెర ఏసన్న మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో గత సుదీర్ఘంగా 20 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న సంధర్భాన్ని బట్టి నాయొక్క ఉద్యమ జీవితాన్ని గుర్తించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాపై నమ్మకంతో గట్టు మండల ఇంఛార్జ్‌గా నియమించినందుకు అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యులకు పేరు పేరున కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఆగస్టు రెండవ వారంలో నిర్వహించేబోయే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం అయ్యేందుకు గట్టు మండలం తరపున నా వంతుగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను భారీ ఎత్తున తరలిస్తానని తెలిపారు.

నోట్ పుస్తకాలను సద్వినియోగం చేసుకోండి



నవ తెలంగాణ ఊట్కూర్

నోటు పుస్తకలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రవీందర్ అన్నారు శనివారం మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో విద్యార్థులకు అందించనున్న నోట్ పుస్తకాలను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ హాజరై విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకుంటారు. నారాయణ పేట జిల్లాను రాష్ట్రంలో ఉన్నత స్థానంలో నిలపడమే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమమే ఈ అభ్యసన మిత్ర ఇందులో భాగంగా ఈ 45రోజుల కార్యకమం విజయవంతం చేయుటకు వాటి ఫలాలు సాధన కోసం విద్యార్థులకు ఈ వెలుగు నోట్ పుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థికి అందించిన బుక్ లేట్ కి సంబంధించిన విషయాలను ఈ నోట్ పుస్తకాలో ఎప్పటికప్పుడు రాసుకోవాలని వాటిని ప్రతి ఉపాధ్యాయుడు క్రమం తప్పకుండా రోజూ వారీగా పరిశీలించాలని సూచించారు. ఈ 45రోజుల కార్యక్రమంను ప్రతి ఒక్కరూ ఓ యజ్ఞంలా పూర్తి చేసి విద్యార్థుల స్థాయిల పెంపుదలకు కృషి చేయాలి తద్వారా మన జిల్లాను విద్యా పరంగా ముందుకు తీసుకుపో వచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రవీందర్ తో పాటు జిల్లా క్వాలిటీ ఇంప్రూవ్ మెంట్ అధికారి శెట్టి.రమేశ్ ప్రధానోపాధ్యాయులు యం. లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మంత్రి టి.హరీష్ రావును కలిసిన గట్టు ఎంపీపీ



నవతెలంగాణ -గట్టు

అసెంబ్లీలోని మినిస్టర్ ఛాంబర్ దగ్గర ఆరోగ్యశాఖ ఫైనాన్స్ మంత్రి టి.హరీష్ రావునుకలిసిన గద్వాల శాసనసభ సభ్యుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, గట్టు ఎంపీపీ విజయ్, మాజీ సర్పంచ్ రాజశేఖర్ రావ్,తదితరులు కలిశారు. అనంతరం గద్వాల నుంచి వచ్చిన అంగన్వాడీ టీచర్లతో కలిసి, అంగన్వాడీల యొక్క పలు సమస్యలను పూర్తిస్థాయిలో మంత్రివర్యులకు తెలియజేశారు.

రాజకీయ నాయకులతో ఆర్డీవో సమావేశం

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



జిల్లాలో సవరించిన నూతన ఓటరు జాబితాకు అనుగుణంగా ఉన్న పోలింగ్ స్టేషన్లకు అదనముగా ఏమైనా పోలింగ్ స్టేషన్లు అవసరం ఉంటే సూచనలు ఇవ్వాలని ఆర్డీఓ రామ్ చందర్ రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులను కోరారు. శనివారం ఆర్డిఓ కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్లు నమోదు కావడం, కొంతమంది ఇతర పోలింగ్ స్టేషన్లకు మారడం లేదా నియోజకవర్గం మారడం వంటి మార్పులు చేర్పులు జరిగాయని ఇందుకు అనుగుణంగా జిల్లాలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ స్టేషన్లకు అదనంగ పోలింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచడం లేదా వాటికి ఇతర స్థలాలకు మార్చడం వంటి సూచనలు ఉంటే చెప్పాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. ఇందుకు స్పందించిన పార్టీ ప్రతినిధులు కొన్ని సూచనలు చేశారు. ఈ సమావేశంలో మధుసూదన్, రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

• పేట సీఐటీయూ నాయకులు జి. వెంకటరామిరెడ్డి, బలరాం
• గద్వాల జిల్లా నాయకులు విద్యావతి,
• ఉద్యోగ భద్రత కల్పించాలి



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

గత 20 సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న రెండవ ఎఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ నాయకులు జి. వెంకటరామరెడ్డి, బలరాం లు డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ఆరోగ్య సంక్షేమ అధికారి డాక్టర్ రామ్ మనోహర్ రావు కు వివిధ డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవ ఏఎన్ఎం లను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని, ఎఎన్ఎంలకు నష్టం కలిగిస్తున్న ఇటీవల ప్రభుత్వ వేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేసేదాకా ఉద్యమిస్తామని ఈనెల 15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఎఎన్ఎం లు సమ్మెలోకి వెళ్తున్నట్లు డి ఎం అండ్ హెచ్ ఓ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వెంకట్రామ రెడ్డి, బాల్‌రాం, ఎఎన్ఎం నాయకులు సావిత్రమ్మ అనురాధ రాజేశ్వరి తదితరులతోపాటు 11 మండలాల నుంచి ఎ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల : కాంట్రాక్టు ఏఎన్ఎం లను ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ 2వఏఎన్ఎంలు శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. గత 16 ఏళ్లుగా రెండవ ఏఎన్ఎంలుగా పనిచేస్తూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నా మని, ప్రభుత్వం తమ సేవలను గుర్తించి తక్షణమే రెగ్యులరైజ్ చేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎలాంటి పరీక్షలు లేకుండా పర్మినెంట్ చేసేంతవరకు పోరాటాలు ఆగవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విద్యావతి, భారతీ, పద్మా తదితరులు పాల్గొన్నారు.



డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ- ఉండవల్లి



వివిధ రంగాల్లో నీ వాహనాల్లో పనిచేస్తున్న డ్రైవర్ల సమస్యలను పరిష్కారం కోసం పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి అన్నారు శనివారం అల్లంపూర్ చౌరస్తాలోని ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలు గౌరవ అధ్యక్షులు ఏ వెంకటస్వామి గౌరవ సలహాదారుగా. యు గజేంద్ర రెడ్డి అధ్యక్షులు ఈ నరసన్న గౌడ్ ఉపాధ్యక్షులు ఎస్ శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు తిరుపతి నాయుడు ప్రధాన కార్యదర్శి ఎం కర్ణాకర్ సహాయ కార్యదర్శి గనిమియా సహాయ కార్యదర్శి ఈ విజయ్ గాడు కోశాధికారి సమీవుల్లా ప్రచార కార్యదర్శి డి రామచంద్రుడు పి ప్రభాకర్ రెడ్డి సభ్యులు మహేష్. శేఖర్ నాయుడు ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మోటోరంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెరిగిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలకు అనుకూలంగా క్యాబ్ కిలోమీటర్ ధరలను నిర్ణయించాలని యాక్సిడెంట్ బీమా ఐదు లక్షలు నుండి 10 లక్షల వరకు పెంచాలని సాధారణ మరణాలకు అంగవైకల్యానికి వర్తింపజేయాలని బ్యాడ్జి రెన్యువల్ పెనాల్టీలు ఎత్తివేయాలని మేళాలు పెట్టి కొత్త బ్యాచ్లు ఇవ్వాలి పెంచిన గ్రీన్ టాక్స్ తగ్గించాలన్నారు. పార్కింగ్ స్థలాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి డ్రైవర్లకు తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలి వెహికల్ ధరలు పెంచాన్నారు. ఈనెల 8న రవాణా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున తమ సమస్యల పరిష్కారం కోసం మరో పోరాటం సిద్ధం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు సింగరాజు మద్దిలేటి ట్రాన్స్‌పోర్టు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు సహాయ కార్యదర్శి మాలిక్ భాష ,నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాఘవేంద్ర ,మధు మహేష్ గౌడు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు తోడుగా పీఎన్ఎం పాట

• సీఐటయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వి నరసింహ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పాలకుల విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా సంఘాలు పోరాటాలు నిర్వహిస్తాయని, ఆ క్రమంలో ప్రజానాట్యమండలి పాటలు ప్రజా పోరాటాలకు బాసటగా నిలుస్తాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీవీ నరసింహ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం శనివారం జిల్లా అధ్యక్షులు అలీ అక్బర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టిఎస్‌జిఓ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతం పేరుతో మనుషులను విడదీసి అల్లర్లు చెలరేగే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇలాంటి సందర్భంలో మతం ఏదైనా మనుషులంతా ఒకటే అంటూ ప్రజానాట్యమండలి పాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. మైనార్టీల పైన దాడులు, హత్యలు, మహిళల పైన హత్యలు అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, కుల మతాల కొట్లాటలతో దేశాన్ని విచ్ఛిన్నం చేసి రాజ్యాంగాన్ని సమాధి చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందని ఉన్నారు. హిందూ ముస్లిం క్రైస్తవులు ఎవరైనా ఒకటే అని, ఎవరైనా కష్టించి పనిచేస్తేనే పూట గడుస్తుందని అన్నారు. జిల్లాలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ప్రజానాట్యమండలి కృషి చేయాలన్నారు. జిల్లాలోని ఆయా పాఠశాలల్లో ఆగస్టు 15 సందర్భంగా విద్యార్థులకు దేశభక్తి అంశం పైన పాటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఆశన్న తెలిపారు. విజ్ఞానం, వినోదం, వికాసం విద్యార్థుల చైతన్యానికి వారి ఎదుగుదలదు ఉపయోగపడతాయి అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో స్థానికంగా ఉన్న జిల్లా కళాకారులనే ఉపయోగించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో పిఎన్ఎం జిల్లా గౌరవ అధ్యక్షులు యు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, సత్యం, తిరుమలేష్ జిల్లా నాయకులు జీకే ఈదన్న, జీవరాజు, తిమ్మప్ప వెంకటేశ్వర్లు, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు





నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట పట్టణంలోని బహర్ పేట వీధి వార్డ్ నెంబర్ 24లో అంగన్వాడి సెంటర్లో శనివారము అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వారసాలు ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన సూపర్వైజర్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కారమని అన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు తాగించడం ద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి ఎదుగుదలకు తోడ్పడతాయని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు బాలామృతం పాలు పౌష్టికాహారాలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాహర్ పేట, అగ్రహార్ పేట, ఇతర అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయలు, ఏఎన్ఎం లు, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు పాలిచ్చే తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండల పరిధిలోని పెంచికల్ పాడు గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మల్దకల్ ప్రాజెక్ట్ లోని, గట్టు సెక్టార్ పెంచికలపాడ్ అంగన్వాడి కేంద్రంలో తల్లులకు వారి కుటుంబ సభ్యులకు సీడీపీఓ కమలా దేవి అవగాహన కల్పించారు అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ .1991 ఫిబ్రవరి 14న ఈ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఇనాగ్రేషన్ నిర్వహించారు. 1992 ఆగస్టు 1 నుంచి ఏడో తారీఖు వరకు ప్రతి సంవత్సరం తల్లిపాల వారోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవాలని. మొత్తం 170 దేశాలలో ఈ తల్లిపాల వారోత్సవాలనేది జరుపుకుంటున్నారు ఈ తల్లిపాల వారోత్సవాలు కచ్చితంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో జరుపుకోవాలని మనకి ఒక చట్టం అనేది ఉన్నది. ఇంటర్నేషనల్ కోడ్ ఫర్ మార్కెటింగ్ ఆఫ్ బ్రెస్ట్ మిల్క్ సబ్సిట్యూట్స్ ప్రకారం ప్రతి తల్లి డెలివరీ అవ్వగానే వెంటనే పాలు పట్టించాలి లేదా ఒక గంటలోపు పాలు పట్టించాలి కేవలం తల్లిపాలు 6 నెలలు మాత్రమే ఇవ్వాలి. మొదటిలో ఈ చట్టము బేబీ పుట్టిన దగ్గర వెంటనే ప్రారంభించి అక్కడి నుంచి నాలుగు నెలలు మాత్రమే కొనసాగించాలని ఉండేది కానీ దీనిని 2006లో ఈ చట్టాన్ని సవరిస్తూ అంటే ప్రతి తల్లి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ఇవ్వడం ద్వారా ముర్రుపాలలో విటమిన్ ఏ మరియు విటమిన్ కె అధికంగా ఉంటాయి ఈ విటమిన్ ఏ అన్నది బయట నుంచి బ్యాక్టీరియాల్ వైరస్ లాంటివి బాడీలో బేబీ శరీరంలోకి ప్రవేశించకుండా అడ్డుకుంటాయి విటమిన్ కి అనేది బొడ్డు నుంచి రక్తస్రావం అనేది జరగకుండా ఆ నిలిపివేయడానికి ఉపయోగపడుతుంది కాబట్టి బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా ఈ రెండు లాభాలు అనేవి ఎక్కువగా ఉంటాయి. అందుకే ముర్రు పాలు బిడ్డకి మొదటి టీకా అంటారని తెలిపారు.అనంతరం అన్న ప్రాసన చేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశికల, మల్దకల్ ప్రాజెక్ట్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి అంగన్వాడి టీచర్లు ఇందిర, విజయ, సుజాత లు హజరు అయ్యారు గర్భిణీ, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు,,,అన్నప్రాసన సీబీఈకార్యక్రమం నిర్వహించారు

ఊట్కూర్ : మండల పరిధిలోనివారు గ్రామంలో రైతు వేదిక భవనంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు గీత ప్రభుత్వ డాక్టర్ సాయికుమార్ మాట్లాడుతూ తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత అవశ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పవిత్రము గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లల తల్లిలు అంగన్వాడీ టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గుర్లపల్లి అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఉద్దేశించి గ్రామ సర్పంచ్ కళావతి చంద్రశేఖర్ రెడ్డి, ఏఎన్ఎం సుజాత, గ్రామపంచాయతీ కార్యదర్శి మధు, అంగన్వాడి టీచర్ చంద్రకళ మాట్లాడుతూ. బిడ్డకు ఎదుగుదలకు తల్లిపాలలో విటమిన్లు ఎక్కువ ఉంటాయని పుట్టిన వెంబడే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని తెలియజేశారు, జీరో నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు చాలా ప్రాముఖ్యత అన్నారు 7 నెలల నుండి మూడు సంవత్సరాల వరకు అదనపు హారం అందించాలి దాంతోపాటు అంగనవాడి సెంటర్లో ఏడు నెలల నుండి బాలామృతం, గుడ్లు అందిస్తున్నారు అనితెలియజేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1975లో ఈ దేశంలో జనన మరణాలు అధికమవుతున్న సందర్భంలో ఐ సి డి ఎస్ బలోపేతం కావాలని బడు బలహీనవర్గాలకు ఐ సి డి ఎస్ ఫలాలు అందాలని, కోరుకుంటూ అట్లాగే ఐసిడిఎస్ కు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం ాకు 40శాతం నిధులు తగ్గించడం శోచనీయమని ఆ గ్రామ సర్పంచ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గర్భిణీలు, బాలింతలు కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

500 కే వంట గ్యాస్ సిలిండర్

• జాతీయ నాయకులు సుజేంద్ర శెట్టి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందన్ పల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సుజేంద్ర శెట్టి గ్రామంలో పార్టీ జెండా కట్టకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు అధిష్టానానికి తెలియపరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంటగ్యాస్ 500 రూపాయలకే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు. రాబోవు ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు విడుదల



నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శనివారం నాడు ఓపెన్ పదవ తరగతి ఇంటర్మీడియట్ వాల్ పోస్టర్లను ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పరశురాం ఎంఈఓ కొండారెడ్డి గట్టు జిల్లా పరిషత్ పాఠశాల ఓబులేస్ విడుదల చేశారు. చదువు మధ్యలో ఆపేసిన వారికి ఓపెన్ స్కూల్ ఒక వరమని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల ఆగస్టు పదవ తేదీ లోపల ఫీజు చెల్లించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివశంకర్, నర్సింలు, నర్సింలగౌడ్, హాజీ పాషా, రాజు సాగర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తాం..
కండ్ల కలకను అరికడతాం



నవతెలంగాణ- కోస్గి

జాగ్రత్తలు పాటించి కండ్ల కలక వ్యాదిని నివారిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. నారాయణ పేట జిల్లాకోస్గి మండలం లోని ముశ్రీఫా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ క్లబ్ ఆధ్వర్యములో పాఠశాల విద్యార్థులకు కండ్లకలక వ్యాది నివారణ అనే అంశం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు వార్ల మల్లేశం మాట్లాడుతూ కండ్ల కలక సూక్ష్మ జీవుల వల్ల సంక్రమించే ఒక రకమైన కంటికి సంభందించిన అంటువ్యాధి అని అన్నారు. వాతావరణ మార్పులతో వేగంగా వ్యాప్తి చెందుతున్నదని అయిదు నుండి పదిహేను సంవత్సరాల ఏళ్లలోపు పిల్లలకు అతి త్వరగా ఈ వ్యాధి వ్యాపిస్తుందని అన్నారు. తరుచు చే తులును సబ్బుతో శుభ్రం చేసుకోవడం, కంటిని అనవసరంగా చేతులతో రుద్ద కుండా ఉండడం, కళ్ల ఊసును టిష్యు పేపర్ తో తుడిచి డస్ట్ బిన్ లో వేయటం, కళ్ళకలక వచ్చిన వారి వస్తువులు ఇతరులు తాకాకుండా ఉండడం వంటి జాగ్రత్తలుతోపాటు కండ్ల కలక వచ్చిన వారు కళ్ళజోడు ధరి రిస్తే వ్యాధి ఇతరులకు సోకకుండా అరికట్టవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు మాధవరెడ్డి రాజశేఖర్, ఉపేందర్ మోహనమురళి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ అండగా..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో కాటిక బుచ్చయ్య మృతి చెందారు . బుచ్చయ్య కుటుంబ సభ్యులు ను కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఐక్యత పౌండేశన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాలమేరకు శనివారం బాధిత కుటుంబాన్ని ఫౌండేషన్ సభ్యుల పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాయితి జయంత్ రెడ్డి , దేంది సుధాకర్ రెడ్డి, కాటిక అంజయ్య, కాటిక ఇదమయ్య , కాటిక ఎల్లయ్య, పోలే జంగయ్య, సుఖజీవన్ రెడ్డి ,తక్కెళ్ళపల్లి శ్రీశైలం, కొప్పు వెంకటేష్, తక్కెళ్ళపల్లి అరుణ్, సందీప్ ,సిద్ధు ,సందీప్, వినయ్, బన్నీ రాజు, తక్కెళ్ళపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ఆశ వర్కర్లు.. మద్దతు

నవతెలంగాణ- వెల్దండ

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ31 వ రోజు దీక్షలు చేస్తున్న కార్మికులకు మద్దతుగా శనివారం వెల్దండ మండలం ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. దీక్షలలో భాగంగా కార్మికులు జాతీయ రహదారిపై కోలాటాలాడి తమ నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు స్వప్న మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరారు. కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు మురళీధర్ ,యాదయ్య , విమల్ , కృష్ణయ్య ,నీలమ్మ ,యాదమ్మ , రాజేష్ తదితరులున్నారు.